ప్రజాశక్తి

శనివారం 11 మే 2024 పేజీలు 8

విజయనగరం పార్వతీపురం మన్యం

నేటితో ప్రచారానికి తెర..

సాయంత్రం నుంచి 144 సెక్షన్

ప్రలోభాలకు ఎర

- మద్యం, డబ్బులు పంపిణీకి రంగం సిద్ధం
- ఇవీ పనిచేయని చోట బుజ్జగింపులు, బెదిరింపులు
- ఓటు విక్రయించుకుంటే జీవితం తాకట్టే

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

సుమారు రెండు నెలలుగా సాగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం 6గంటలతో తెరపడనుంది. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థుల విజయాలను కాంక్షిస్తూ ఊదరగొడుతున్న బాకాలు మూగబోనున్నాయి. ప్రత్యక్ష ప్రచారానికి తెరపడడానికి ఒక్కరోజు ముందే తెరవెనుక ప్రలోభాలు ప్రారంభమయ్యాయి. ప్రచారంలో తండ్రి కోసం తనయుడు, తనయ కోసం తల్లిదండ్రులు, సతి కోసం పతి, పతికోసం సతి ఇలా కుటుంబ సభ్యులంతా గడిచిన నెలరోజులుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కొందరు, మరోసారి అవకాశం కల్పించాలని ఇంకొందరు వంగివంగి మరీ ఓట్లరకు దండాలు మొక్కుతూ కనిపించారు. మండుటెండలో అభ్యర్థులంతా చేమటోడ్చారు. ఎండధాటికి తాళలేక ఉదయం 8గంటలకే ప్రచారం మొదలుపెట్టి 11గంటలకు ముగించడం, ఉపాధి కూలీలను ఎక్కువగా కలిసి ప్రచారం చేయడం కనిపించింది. సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10గంటల వరకు ప్రచారం సాగించారు. మరోవైపు ఎన్నడూ లేని విధంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ప్రచారం చేపట్టారు. ఐవిఆర్ఎస్, ఫోన్ కాల్స్ ద్వారా ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రధానంగా వైసిపి, టిడిపిలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ప్రజలకు ఇచ్చే ఉచిత పథకాలపైనే ఎక్కువగా ప్రచారం చేపట్టారు. మేనిఫెస్టోలో సైతం వాటినే పేర్కొన్నారు. పత్రికలు, టివిలు, యూట్యూబ్ ఛానల్స్ ఇలా ఏది ఓపెన్ చేసినా ఎన్నికల ప్రచారమే కనిపించింది. నామినేషన్ల సందర్భంగా భారీ ర్యాలీలు చేపట్టారు. ప్రచార సామగ్రి, బలనిరూపణకు చాలా చోట్ల రూ.కోట్ల ఖర్చు కనిపించింది.గత రెండు రోజులుగా ప్రచారాన్ని మరింత హోరెత్తించారు. ఎక్కడికక్కడ బైక్ ర్యాలీలు నిర్వహించారు. శనివారం సాయంత్రం నుంచి సభలు, సమావేశాలు, విందులు, మైక్ ప్రచారం అన్నీ నిషేధం. జిల్లా అంతటా 144 సెక్షన్ అమలు కానుంది.

మరోవైపు ప్రచారం ముగియకముందే పలుచోట్ల ఓటుకు నోటు పంపిణీ చేపట్టిన వైసిపి, టిడిపి అభ్యర్థులు శనివారం రాత్రి నుంచి వాటిని మరింత ముమ్మరం చేయనున్నారు. వైసిపి, టిడిపిలు రెండూ మందుబాబులను లోబరుచుకునేందుకు ఇప్పటికే రకరకాల బ్రాండ్లతో కూడిన మద్యం సీసానులను ఇప్పటికే గ్రామాలు, వార్డులకు చేర్చాయి. డబ్బు కూడా గ్రామ స్థాయి నాయకులకు చేరిపోయింది. ఇప్పటికే వలస ఓటర్లకు గాలం వేస్తూ ఛార్జీలు, దారి ఖర్చుల పేరిట డబ్బులు పంపుతున్నారు. చాలా మంది తిరస్కరిస్తున్నప్పటికీ, మొహమాటం పెట్టి మరీ పోన్‌పేలు చేసేస్తున్నారు. మద్యం పంపిణీలో (మిగతా..3లో)

పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఉద్యోగులు

దడ పుట్టిస్తున్న పోస్టల్ బ్యాలెట్

- రికార్డు స్థాయిలో నమోదు
- దరఖాస్తు కంటే అధికంగా పోలింగ్
- విజయనగరం జిల్లాలో 16170 ఓట్లు, మన్యంలో 8907 ఓట్లు నమోదు

విజయనగరం ఉమ్మడి జిల్లాలో గత ఐదు రోజులుగా జరిగిన ఎన్నికల విధులు నిర్వహించనున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు అధికార, ప్రతిపక్ష పార్టీల్లో దడ పుట్టిస్తున్నాయి. జిల్లాలో ఎప్పుడు ఏ ఎన్నికలకూ లేని విధంగా పోస్టల్ బ్యాలెట్ అధికంగా నమోదు కావడం ఒకటైతే, దరఖాస్తు చేసుకున్న సంఖ్య కంటే ఎక్కువ మంది ఓటు వేసేందుకు ముందుకు రావడంతో వైసిపి, టిడిపి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ గణాంకాలను పరిశీలిస్తే 50శాతం కన్నా ఎక్కువ ఎవరూ వినియోగించుకొనేవారు కారు. కానీ ఈసారి దాదాపు 95శాతం మంది ఉద్యోగ, ఉపాధ్యాయ ఓటర్లు వినియోగించుకోవడం చర్చనీయాంశంగా మారింది.

ప్రజాశక్తి-విజయనగరం టౌన్/పార్వతీపురం రూరల్

విజయగనరం జిల్లాలోని విజయనగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, రాజాం, ఎస్.కోట, గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గాల్లో ఎన్నికల విధులకు హాజరు కానున్న 14,195 మంది పోస్టల్ బ్యాలెట్‌కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరు కాకుండా మరో 4436 మంది ఇతర జిల్లాలకు చెందిన ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. ఇతర జిల్లాల వారితో కలిపి మొత్తంగా 18,631 మంది దరఖాస్తు చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోపోయినా (ఫారం 12 సమర్పించకపోయినా) డ్యూటీ ఆర్డరు ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పించడంతో సుమారు 16 వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. జిల్లాలో ఏడు నియోజకవర్గాల్లో నమోదు అయిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

విజయనగరం నియోజకవర్గంలో 3975 మంది, బొబ్బిలి 2105, శృంగవరపుకోటలో (మిగతా..3లో)

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న సిపిఎం నాయకులు లోకనాథం

పోరాడే వ్యక్తులను ఎన్నుకోండి

మతోన్మాదులను ఓడించాలి • రాజ్యాంగ రక్షణ మన బాధ్యత : సిపిఎం

ప్రజాశక్తి - గరుగుబిల్లి/జియ్యమ్మవలస

రాబోయే ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించి, మతోన్మాదులను ఓడించి, రాజ్యాంగానికి రక్షణ కల్పించాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గుమ్మలక్ష్మీపురం, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, సాలూరు మండలాల్లో సిపిఎం ఆధ్వర్యాన బైక్ ర్యాలీలు చేపట్టారు. గుమ్మలక్ష్మీపురంలో ర్యాలీని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు పుణ్యవతి, గరుగుబిల్లిలో కె.లోకనాథం ప్రారంభించారు. సీమనాయుడువలస జంక్షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పెదమేరంగి, సింగనాపురం చినకుదమ, తురకనాయుడు వలస, లకనాపురం, రావివలస, కారివలస, నాగూరు మీదుగా ఉల్లిభద్ర జంక్షన్ వరకు సాగింది.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు లోకనాథం, మర్రాపు సూర్యనారాయణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలంటే బిజెపిని, దానికి మద్దతిస్తున్న తెలుగుదేశం, వైసిపిలను ఓడించాలని, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీస్తూ గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం చేకూర్చుతుందని అన్నారు. రైతులు పండించే పంటలకు (మిగతా..3లో)

'ఈసారి గట్టిపోటీయే... గతంలా అంత సులువు కాదు సుమా..! కురుపాంలో త్రిముఖపోటీ నెలకొంది. చీపురుపల్లిలో ఇద్దరు రాజకీయ ఉద్దండుల మధ్య పోటీ నువ్వానేనా? అన్నట్లు ఉండడంతో ఎవరు గెలుస్తారో అన్న ఆసక్తికర చర్చ జరుగుతోంది. విజయనగరంలో గీత ప్రభావం ఎంతో?.. ఆమెకు వచ్చిన ఓట్లను బట్టే వైసిపి, టిడిపి అభ్యర్థుల భవితవ్యం కూడా ఉంటుంది. ఎమ్మెల్యే స్థానాల్లో వివిధ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల గెలుపు, మెజార్టీలను బట్టే ఎంపీల భవితవ్యం ఉంటుంది'. ఇది జిల్లాలో సాగుతున్న రాజకీయ చర్చ.



ఈసారి గట్టిపోటీయే

- గతంలా అంత సులువు కాదు సుమా!
- కురుపాంలో త్రిముఖపోటీ
- చీపురుపల్లిలో హోరాహోరీ
- విజయనగరంలో గీత ప్రభావం ఎంతో?
- ఎమ్మెల్యే స్థానాలను బట్టే ఎంపీల భవితవ్యం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరంలో ప్రధాన పోటీ టిడిపి, వైసిపి లభ్యర్థుల మధ్య ఉన్నప్పటికీ స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో నిలిచిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీతకు వచ్చే ఓటన్లు బట్టి వారి గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయన్న చర్చ జరుగుతోంది. గీత ఎన్ని ఓట్లు ప్రభావితం చేస్తారనేదానిపై ఆసక్తికర చర్చనడుస్తోంది. టిడిపి నుంచి అశోక్ గజపతిరాజు అభ్యర్థి కాకపోతే వైసిపికి (మిగతా..2లో)

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలుంటాయన్న నాటి చర్చ ఇప్పుడు లేదు. ఇరు పార్టీల మధ్య గట్టిపోటీ ఉంది. గజపతినగరంలో క్రమంగా టిడిపి అభ్యర్థికి సానుకూలత పెరిగింది. వైసిపి ఎమ్మెల్యే ఇటీవల పలు చోట్ల భూ వ్యవహారాలతో నిలదీతకు గురికావడం, ప్రజలపై నిర్లక్ష్యం, నాయకుల్ని కూడా పట్టించుకోరనే ప్రచారం ప్రతికూల పరిస్థితులకు దారితీస్తోంది. బొబ్బిలిలో టిడిపి తిరుగులేని గెలుపు సాధిస్తుందని తొలుత భావించినప్పటికీ, ఇటీవల కాలంలో వైసిపి తిరిగి పుంజుకున్నట్టు కనిపిస్తోంది. కానీ, వైసిపికి చెందిన స్థానిక ఎమ్మెల్యే కొన్ని తరగతులపై దురుసుగా మాట్లాడుతుండడం, జ్యూటు మిల్లు, తోటపల్లి నీరు తదితర హామీలు పూర్తిగా అమలు చేయలేకపోవడం ఎన్నికల్లో ప్రతికూల ప్రభావం చూపే పరిస్థితులు ఉన్నాయి. ఎస్.కోటలో టిడిపి మధ్య ఉన్న గ్రూపుల పోరు పైకి సమసిపోయినట్టు కనిపిస్తున్నప్పటికీ లోలోపల విభేదాలు లేకపోలేదని ఆ నియోజకవర్గంలో చర్చనడుస్తోంది. ఇది వైసిపికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ పడే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. చీపురుపల్లిలో ఇద్దరు సీనియర్ నాయకుల మధ్య పోటీ రసవత్తరంగా మారింది. టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి కళావెంకటరావుకు ఆసల్యంగా సీటు వచ్చినప్పటికీ చంద్రబాబు జోక్యంతో పార్టీ ఇన్‌ఛార్జిగా వున్న నాగార్జునను కలుపుకుని ముందుకు సాగుతుండడంతో బలం పెరిగింది. ఇటు వైసిపి అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతోపాటు ఆయనకు మద్దతుగా కొడుకు సందీప్, మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు చెరోవైపు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. తమ కేడర్‌ను నిలబెట్టుకుంటూనే ప్రత్యర్థిపార్టీలోని అసంతృప్తులను ఆకట్టుకుంటున్నారు. దీంతో, ఓటరు నాడిపై ఉత్కంఠ నెలకుంది. నెల్లిమర్లలో టిడిపి ఓట్లు శతశాతం ఓట్లు జనసేనకు బదిలీ అయితే తప్ప ఉమ్మడి అభ్యర్థి గెలిచే పరిస్థితి లేదు. దీనికితోడు వైసిపి అభ్యర్థి నియోజకవర్గంలోని మెజార్టీ సామాజికవర్గానికి చెందినవారు. సామాజిక తరగతిని బట్టి ఓట్లుపడే అవకాశం ఉంటే జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థి ప్రతికూలత ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఆ మేరకు వైసిపి అభ్యర్థికి సానుకూలత వచ్చే అవకాశం ఉంటుంది. రాజాంలో తొలి నుంచీ టిడిపికి అనుకూలత కనిపిస్తోంది. అభ్యర్థి ఇప్పటికే రాజకీయాల్లో ఉండడం, ఇరు పార్టీలతోనూ ఉన్న సంబంధాలు, గ్రూపులు కూడా కలిసిపోవడం, ఇందుకు దోహదపడ్డాయి. వైసిపి అభ్యర్థి కొత్తవారు కావడంతోపాటు ధీటైన ప్రచారం చేసే నాయకత్వం లేకపోవడం వంటి కారణాలు ఇబ్బందికరంగానే ఉన్నాయి.

ఈసారి గట్టిపోటీయే

మన్యం జిల్లా పరిధిలో సాలూరులో టిడిపిలోని గ్రూపుల పోరు మరోసారి వైసిపికి సానుకూలంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసిపి అభ్యర్థి హడావుడి లేకుండా ముమ్మర ప్రచారం చేసుకుంటున్నారు. పార్వతీపురంలో పది రోజుల క్రితం వరకు వైసిపి అభ్యర్థికి సానుకూలంగా ఉన్నట్టు చర్చ జరిగినప్పటికీ తాజాగా పరిస్థితులు తలకిందులయ్యాయన్న చర్చ నడుస్తోంది. టిడిపి అభ్యర్థి పార్టీలోని వెన్నుపోటు దారులను పక్కనబెట్టిన అసలైన కేడర్‌తో ముందుకు సాగుతున్నారని పలువురి విశ్లేషణ. వైసిపి అనైతిక చర్యలను ఎప్పటికప్పుడు బయటపెట్టి తిప్పికొడుతున్నారని, ఇదంతా టిడిపికి కొంత సానుకూల అంశాలేననే చర్చ వినిపిస్తోంది. కురుపాంలో టిడిపి, సిపిఎం, వైసిపి అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే ఏకపక్ష వైఖరి, నిర్లక్ష్యం, హామీలు అమలు చేయకపోవడం వంటి కారణాలవల్ల వైసిపికి ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. టిడిపిలో గ్రూపులు కలిసినప్పటికీ సిపిఎం కూడా గట్టిపోటీ ఇస్తుస్తోంది. దీనికితోడు సిపిఎం చేపట్టిన ప్రజా ఉద్యమాలు, ఫలితాలు, గత చరిష్మా, తాజాగా కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ మద్దతు వంటి వాటివల్ల సొంత బలానికి అదనపు బలం తోడైంది. వైసిపి, టిడిపి విధానాలు నచ్చనివారు, అసంతృప్తులు సిపిఎం పట్ల ఆకర్షితులవుతున్నారు. అటు పాలకొండలో జనసేన -టిడిపి ఉమ్మడి అభ్యర్థికి ఈసారి సానుకూలంగా ఉంటుం దనే చర్చనడుస్తోంది. వైసిపి ఎమ్మెల్యే వరుసగా రెండు సార్లు ఎన్నిక కావడం, అదే రెండు దఫాలుగా ఆమె చేతిలో జనసేన అభ్యర్థి ఓటమి చవిచూడడం వల్ల ప్రజలు ఒక అవకాశాన్ని ఇవ్వాలన్న సానుభూతితో ఉన్నారని చర్చనడు స్తోంది. ఇప్పటికిలా ఉన్నప్పటికీ రానున్న రెండు రోజులే అత్యంత కీలకం. మిగిలిన సమయం అభ్యర్థుల తలరాతలను మార్చేలేదని చెప్పలేం. అందుకు తగ్గట్టే టిడిపి, వైసిపి పార్టీలు అన్ని నియోజకవర్గాల్లోనూ జనాన్ని మభ్యపెట్టేం దుకు భారీగా మద్యం, డబ్బు సిద్ధం చేశాయి. నేటితో ప్రచారం ముగియనుండడంతో వాటితో జనాన్ని లోబరుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇవన్నీ ఏమేరకు ప్రభావం చూపుతాయో? పరిస్థితులు ఎలా తారుమారు అవుతాయో? వేచిచూడాల్సిందే.

చంద్రబాబుకు తగిన గుణపాఠం : బొత్స

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల డబ్బులు లబ్ధిదారులకు ఇవ్వకుండా అడ్డుకుంటున్న చంద్రబాబుకు ఈ ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పథకం డబ్బులు, విద్యార్థులకు పడాల్సిన విద్యా దీవెన, రైతులకు అందాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బులు, ఇబిసి నేస్తం డబ్బులు, పెన్షన్ డబ్బులు అందకుండా అడ్డుకోవడం చంద్రబాబుకు తగదని అన్నారు. మూడో నెలలో కొంత మొత్తం ఈ స్కీములు ద్వారా అందించామని, మిగిలిన మొత్తం పడాల్సిన నాలుగో నెలలో అవి లబ్ధిదారులకు అందకుండా చంద్రబాబు ఫిర్యాదు చేశారని అన్నారు. తాము కూడా ఎన్నికల కమిషన్‌కు విషయాలన్నీ చెప్పామన్నారు. అయినా పథకాల ద్వారా డబ్బులు పడకుండా అడ్డుకుందన్నారు. చివరకు కోర్టుకెళ్లి ఆర్డర్ తెచ్చుకున్నా ఆ పథకాలు డబ్బులు వెయ్యకుండా కూటమి పార్టీలకు తొంగి ఎన్నికల కమిషన్ వ్యవహరించడాన్ని తాము ఖండిస్తున్నామని తెలిపారు. రాజకీయాల్లో ఉన్న వారు ఎవడబ్బ సొమ్ము ఎవడమ్మ సొమ్ము అని భాష మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు. మరోవైపు మా కుటుంబ పాలన గురించి మాట్లాడటం విమర్శించడం తగదని, చంద్రబాబు కుటుంబ సభ్యులు ఎంతమంది పోటీ చేస్తున్నారని ప్రశ్నించారు. ల్యాండ్ టైటిల్ ఆర్డినెన్సుపై ఎందుకు మోడీని చంద్రబాబు ప్రశ్నిం చలేదని అన్నారు. ప్రజలను పీడిస్తున్న చంద్రబాబుకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

84 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-దత్తిరాజేరు

మండల కేంద్రంలో 84 మద్యం సీసాలను ఎఫ్ఎస్‌టి బృందం స్వాధీనం చేసుకుంది. అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు, అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ బృందంతో కలిసి అక్కడికి వెళ్లి తనిఖీ చేశారు. దీంతో ఇద్దరు వ్యక్తులు మద్యం సీసాలను వదిలి పరారయ్యారు. సంఘటనపై కేసు నమోదు చేశారు.

ఒంటరి మహిళకు రూ.37 వేలు బిల్లు

ప్రజాశక్తి-రామభద్రపురం

విద్యుత్ శాఖ లీలలు వర్ణించనలవి కాదని నిరూపించుకున్న ఘటన మండలంలో కొట్టక్కి గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం ఇక్కడ నెలవారీ రీడింగ్ నమోదు చేసుకునే మీటర్ రీడర్... ఇష్టం వెంకమ్మ ఇంటి వద్ద ఇష్టం లక్ష్మం పేరుతో ఉన్న సర్వీస్ నంబర్ 328 మీటర్‌ను రీడింగ్ తీశాడు. ఏప్రిల్ నెలకు 37,484 రూపాయల బిల్లు ఇచ్చాడు. దీంతో నిరుపేద అయిన వెంకమ్మ కంగుతిని, ఇదేమిటి ఇంత బిల్లు తనకెలా ఎలా వస్తుందని లబోదిబోమని ఆవేదన వ్యక్తం చేశారు. తాను, తన కుమారుడు మాత్రమే నివసిస్తున్నామని, ఫ్యాన్, 2 డిజిటల్ బల్బులు మాత్రమే వినియోగిస్తామని వాపోయారు. ఇంత బిల్లు వస్తే ఎలా కట్టగలమని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించాలని ఆమె కోరారు.

Format C-1

Declaration about criminal cases

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **MARADANA VENKATA NAIDU,** S/o Ramaswamy, Door No.1-155, Nalla Veedhi, Uddavolu Village, Terlam Mandal, Vizianagaram District.
Name of Political Party : JAI BHEEM RAO BHARATH PARTY
Name of election : GENERAL ELECTION 2024 (ALPA)
Name of Constituency : 14-BOBBILI

I, **MARADANA VENKATA NAIDU** (Name of Candidate) a candidate for the above mentioned election. Declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

S.No.	Name of Court	Cases No. and Date	Status of Case(s)	Section of the Acts Concerned & brief description of office(s)
1.	**District Court, Srikakulam**	**310/2023 Dt.15-07-2023**	**Pending at Srikakulam District Court.**	**Sec. No.302/120, 153, 505**

In the case of election to Council of States or election to Legislative Council by MLA's mention the election concerned in place of name of constituency.

Format C-1 Declaration

(For candidate to publish in News papers TV) Declaration about criminal cases No 10 Palakonda A/C
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) NO. 536 of 2011
(Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **BIDDIKA UMAMAHESWARARAO,** S/o Lakshmaiah, 34 years, Silagam Village, Kusimi Post, Seethampeta Mandal, Parvathipuram Manyam District. PIN 532443.
Name of Political party : Gondwana Dandakaryana Party
Name of Election : GENERAL ELECTION ASSEMBLY 2024.
Name of the Constituency : Palakonda (ST-10)

I **BIDDIKA UMAMAHESWARARAO** (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending criminal cases:

Sl. No	Name of court	Case no. and dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offences (s)
1	Judicial 1 class Magistrate Court, Seethampeta	Cr.No.73/2023 U/s 143, 341, 283, R/W 149 IPC	Investigation is completed, the precaution filed chargesheet against accused before the Hon'ble Judicial 1 Class Magistrate, Palakonda and same is pending	The arrest to Prevention of the commission of cognizable offences.
2	Judicial 1 class Magistrate Court, Seethampeta	Cr.No.127/ 2023, U/s 341,506,323, 120(8), r/w34 IPC	FIR confirmed and investigation is in process	The arrest to Prevention of the commission of cognizable offences.

(B) Details about cases of conviction for criminal offences- NOT APPLICABLE

Sl. No	Name of Court & date(s) of order (s)	Description of offences(s) Punishment imposed	Maximum punishment imposed
	Not Applicable	Not Applicable	Not Applicable
	Not Applicable	Not Applicable	Not Applicable
	Not Applicable	Not Applicable	Not Applicable

In the case of election to Council of States or election to Legislative Council by MLAs mention the election concerned in place of name of constituency.

Sd/- Biddika Umamaheswararao,
Gondwana Dandakaryana Party,
Palakonda (ST-10) A/c

నేటితో ప్రచారానికి తెర... ప్రలోభాలకు ఎర

(మొదటిపేజీ తరువాయి)

ఇరు పార్టీలూ తీవ్ర పోటీపడడంతో మందుబాబులు గ్రామాల్లో చిందులేస్తున్నారు. మద్యం మత్తులోనైనా ఓట్లు వేయించుకోవాల న్నది పాలకపార్టీల ప్రయత్నం. మద్యం, డబ్బు ఇలా అభ్యర్థుల తరపున ఎవరు ఏమిచ్చినా తీసుకుని, తమకు నచ్చినవారికే ఓట్లేస్తామని కొందరు చెబుతుండగా, కొందరు వీటిని నిరాకరిస్తున్నారు. వీటిని పుచ్చుకోని ప్రచారంలో కలిసి రానివారిని లక్ష్యంగా చేసుకుని, ఇళ్లకు వెళ్లి బుజ్జగించే కార్యక్రమం కూడా ప్రారంభం కానుంది. అప్పటికీ వినిపించుకోకపోతే రాజకీయంగా బెదరింపు చర్యలు కూడా ఉండవని చెప్పలేం.

మరోవైపు నిర్భయంగా ఓట్లు వేసుకోవచ్చని అటు ఎన్నికల కమిషన్, ఇటు పోలీసు అధికారులు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. మందు, డబ్బులకు లోబడి లేదా మద్యం మత్తులో ఓట్లేస్తే రాజ్యాంగ కల్పించిన పౌర హక్కుకు విలువ లేనట్టే. అందుకే విజ్ఞత, విచక్షణతో ఓటు వేసుకోవాలంటూ ఎన్నికల సంఘం కూడా ప్రచారం చేస్తోంది. ఈ సారి ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం డబ్బు, మద్యం వంటివి ఎంత ఖర్చుచేసినా వాటి ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని, ఒకప్పటితో పోలిస్తే ఓటర్లు చైతన్యవంతులయ్యారని చర్చనడుస్తోంది.

దడ పుట్టిస్తున్న పోస్టల్ బ్యాలెట్

(మొదటిపేజీ తరువాయి)

1776, నెల్లిమర్ల 1525, గజపతినగరం 1665, రాజాం 1741, చీపురుపల్లి 1405 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేశారు. ఈనెల 5 నుంచి 9 వరకు ఏడు నియోజకవర్గాల్లో విజయనగరంలో 4212, బొబ్బిలిలో 2433, శృంగవరపుకోటలో 2012, నెల్లిమర్ల 1760, గజపతినగరం 2040,రాజాం 2215, చీపురుపల్లిలో 1497 ఓట్లు నమోదయ్యాయి.

మన్యం జిల్లాలో 8907 బ్యాలెట్ ఓట్లు పోల్ కాగా, అందులో పాలకొండ నియోజకవర్గం నుండి 1796, కురుపాం 2446, పార్వతీపురం 2091, సాలూరు 1467, ఇతర జిల్లాల వారికోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో 1167 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వానికి, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు మధ్య సిపిఎస్‌తో పాటు ఇతర ఇతర విషయాల్లో జరిగిన పోరాటాల నేపథ్యంలో ఈ బ్యాలెట్ ఓటింగ్ అధికార పార్టీపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందన్న చర్చ జరుగుతుంది.మొదటి రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఓట్లు నమోదు చేసుకున్న వారికి ఓట్లు లేకపోవడంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు.దీంతో ఎన్నికల కమీషన్ ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డరు కాపీ ఉన్న ప్రతి ఒక్కరికీ పోస్టల్ బ్యాలెట్ వేసుకునే అవకాశం కల్పించడంతో ఓట్లు పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. అధికంగా ఉద్యోగుల ఓట్లు పోలవ్వడంతో ఎవరికి నష్టం కలిగిస్తా యనే చర్చ జోరుగా సాగుతోంది. మరోవైపు ఉద్యోగుల్లో ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత ఇన్ని ఓట్లు నమోదు కావడానికి కారణంగా చర్చ జరుగుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువ గా పోలవ్వడం వల్ల అధికార వైసిపికి నష్టం జరుగుతుందనీ, ప్రతిపక్ష పార్టీలకు మేలు జరుగుతుందనే చర్చ జోరుగా సాగుతుంది.

సీతానగరం, బూర్జలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని సీతానగరం, బూర్జలో పోలీసులు శుక్రవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం.రాజేష్ మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలు గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరగాలని, ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో చేయకూడదని ఆయన తెలిపారు. అన్ని గ్రామాల్లోనూ పోలీసులు ముందస్తు అవగాహన, సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాలూరులో బైకు ర్యాలీ చేస్తున్న సిపిఎం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

పోరాడే వ్యక్తులను ఎన్నుకోండి

(మొదటిపేజీ తరువాయి)

గిట్టుబాటు ధర ఇవ్వకుండా మోసగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి బిజెపిని నిలువరించాల్సిన టిడిపి, వైసిపి, జనసేన బలపరచడం దుర్మార్గమని విమర్శిం చారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి రాజ్యాంగ పరిరక్షణకై, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఇండియా వేదికలో భాగంగా కురుపాం అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మండంగి రమణను, అరకు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న పాచిపెంట అప్పల నరసకు సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.గంగు నాయుడు, అశోక్, పి.శంకర రావు, బివి రమణ, కరణం రవీంద్ర, గరుగుబిల్లి శ్రీను, కూరంగి సీతారాం, కాంగ్రెస్ నాయకులు బోను శంకర్రావు, ఎం.వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : ఇండియా వేదిక సిపిఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని కోరుతూ పట్టణంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి మెయిన్ రోడ్, వెంకటేశ్వరా డీలక్స్ సెంటర్, గాంధీనగర్, నాయుడు వీధి, శివాజీ సెంటర్, డబ్బవీధి, కోట వీధుల మీదుగా ర్యాలీ సాగింది. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్వైనాయుడు, ఎం.శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సిగడాపు బంగారయ్య మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పోరాడే నాయకుడు, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కషి చేసే నాయకుడు, సిపిఎం ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సీదరపు అప్పారావు, గెమ్మెల జానకీరావు, వంతల సుందరరావు పాల్గొన్నారు.

ఫార్మేట్ సి - 1

(అభ్యర్థి దినపత్రికలలో ప్రచురణార్థం)

నాపై విచారణలో వున్న క్రిమినల్ కేసుల వివవరాలు ప్రకటించుట గురించి.

మహారాజశ్రీ సుప్రీమ్ కోర్టు వారి రిట్ పిటిషన్ W.P.(సివిల్) నెం.536/2011 తీర్పు 25.09.2018 ప్రకారం ఈ దిగువ విధముగా ప్రకటన చేయుచున్నాను.

అభ్యర్థి పేరు మరియు చిరునామా : **శ్రీ బెల్లాన చంద్రశేఖర్**
తండ్రి లేటు సింహాచలం
డోర్ నెం, 9-37, కస్పా వీధి, చీపురుపల్లి గ్రామం,
చీపురుపల్లి మండలం, విజయనగరం జిల్లా, (ఆం.ప్ర.)

రాజకీయ పార్టీ పేరు : యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ

ఎన్నిక పేరు : లోక్ సభ ఎన్నికలు 2024 సంవత్సరం

లోక్ సభ నియోజకవర్గం పేరు : నెం.3 = విజయనగరం లోక్ సభ నియోజకవర్గం

పైన తెలిపిన ఎన్నికలలో పోటీ చేయనున్న అభ్యర్థినైన నేను అనగా బెల్లాన చంద్రశేఖర్ తండ్రి లేటు సింహాచలం ఈ దిగువ వివరించిన క్రిమినల్ కేసులు నాపై విచారణలో వున్నవి.

(ఎ) పెండింగ్ లో వున్న క్రిమినల్ కేసుల వివరములు

వ.నెం.	న్యాయస్థానం పేరు	కేసు నెం. మరియు తేదీ	కేసు(ల) స్థితి	సంబంధిత చట్టాలు సెక్షన్
01	మహారాజశ్రీ రాజాం కోర్టు పరిధిలో క్రైమ్ స్టేజి	క్రైమ్ నెం.78/2024, తే.21.03.2024 దీ	క్రైమ్ స్టేజి, మహారాజశ్రీ రాజాం కోర్టు పరిధిలో	ఐ.పి.సి.188 & 286, అనుమతి లేకుండా ప్రచారం చేసినట్లు ఆరోపణ.
02	మహారాజశ్రీ విజయవాడ స్పెషల్ కోర్ట్ ఫర్ ట్రయిల్ ఆఫ్ కేసెస్ రిలేటింగ్ టు ఎం.పి.& ఎం.ఎల్.ఎ.లు	క్రైమ్ నెం.241/2014 ఆఫ్ 1 టౌన్ పి.ఎస్. విజయనగరం సి.సి.నెం.29/2018	అండర్ ట్రయిల్	సెక్షన్స్ 143, 145, 341 r/w 149 ఐ.పి.సి. & సెక్షన్ 3 (X) ఆఫ్ AP న్యూసెన్స్ యాక్ట్ 1989, నేను మరికొంతమంది నాయకులతో కలసి తే.26.07.2014దిన విజయనగరం కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేసి శాంతి భద్రతలను విఘాతం కలిగించామని ఆరోపణ.
03	మహారాజశ్రీ విజయనగరం ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ కం. స్పెషల్ మొబైల్ కోర్ట్	ప్రైవేటు కంప్లైంట్ సి.సి.నెం.2639/2022 (కొత్తది) సి.సి.నెం.35/2016 (పాతది)	అండర్ ట్రయిల్	సెక్షన్స్ 447, 448,354,352,506(2) r/w 34 & 120 (బి) ఐ.పి.సి., నేను, కొంతమంది కలిసి పిర్యాది యొక్క స్థలం లోనికి ప్రవేసించినట్లు, బెదిరించినట్లు మరియు ఆమెను అవమానపర్చినట్లు ఆరోపణ చేయడమైనది.
04	మహారాజశ్రీ విజయనగరం ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ కం. స్పెషల్ మొబైల్ కోర్ట్	క్రైమ్ నెం.100/2012 & 104/2012 అఫ్ చీపురుపల్లి పి.ఎస్. సి.సి.నెం.2638/2022 (కొత్తది) సి.సి.నెం.161/2015 (పాతది)	అండర్ ట్రయిల్	సెక్షన్స్ 147,448,427,323,149 ఐ.పి.సి. r/w 109 ఐ.పి.సి., నేను, కొంతమంది కలసి పిర్యాది యొక్క ఇంటి లోనికి ప్రవేసించినట్లు, ఆస్తిని ధ్వంసం చేసినట్లు ఆరోపణ చేయడమైనది.
05	మహారాజశ్రీ విజయనగరం ఫస్ట్ క్లాసు మేజిస్ట్రేట్ కం. స్పెషల్ మొబైల్ కోర్ట్	ప్రైవేటు కంప్లైంట్ సి.సి.నెం.2640/2022 (కొత్తది) సి.సి.నెం.3/2013 (పాతది)	అండర్ ట్రయిల్	సెక్షన్స్ 448, 451, 452, 379 382,392,427,506 r/w 34 ఐ.పి.సి., నేను, కొంతమంది కలసి పిర్యాది యొక్క ఇంటి లోనికి ప్రవేసించి కొన్ని వస్తువులను ధ్వంసం చేసి, కొన్ని వస్తువులను తీసుకు పోయినట్లు మరియు బెదిరించినట్లు ఆరోపణ చేయడమైనది.

(బి) నేర చరిత్ర గల నేరాలలో శిక్షలు పడిన కేసుల వివరాలు

వ.నెం.	న్యాయస్థానం పేరు మరియు ఆర్డర్లు యొక్క తేదీలు	కేసుల యొక్క వివరాలు మరియు విదించిన శిక్షలు	మాక్సిమం పనిష్మెంట్ ఇంపోస
	ఏమీలేవు	ఏమీలేవు	ఏమీలేవు

ఇట్లు

బెల్లాన చంద్రశేఖర్

3వ విజయనగరం పార్లమెంట్ అభ్యర్థి, 9-37, కస్పావీధి, చీపురుపల్లి గ్రామం, మండలం, విజయనగరం జిల్లా.

కొటియా ఓటర్లు ఎటువైపు?

కొటియా గ్రామం

- ఒకేరోజు ఒడిశా, ఏపి రాష్ట్రాల పోలింగ్
- సందిగ్ధంలో కొటియా ప్రాంత గిరిపుత్రులు
- ఓటింగ్ శాతం పెంచేందుకు ఇరురాష్ట్రాల కసరత్తు

ప్రజాశక్తి - సాలూరు

రానున్న ఎన్నికల్లో వివాదాస్పద కొటియా గ్రామాల ఓటర్లు ఎటువైపు ఓటు వేస్తారనేది అంతు చిక్కడం లేదు. ఒడిశా, ఆంధ్రా రాష్ట్రాలకు ఒకేరోజున అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నెల 13వ తేదినే ఎపిలోని సాలూరు అసెంబ్లీ, అరకు పార్లమెంటు నియోజకవర్గాలు, ఒడిశాలోని పొట్టంగి అసెంబ్లీ, కొరాపుట్ ఎమ్‌పి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1996లో తొలిసారి ఇలాంటి పరిస్థితి తలెత్తింది. అప్పుడు ఇదే విధంగా రెండు రాష్ట్రాలకు ఒకేరోజు పోలింగ్ జరగడంతో రెండు రాష్ట్రాల అధికారులు పరస్పర అవగాహనతో పోలింగ్ నిర్వహించారు. అయితే గత కొద్ది సంవత్సరాలుగా ఒడిశా, ఎపి రాష్ట్రాల మధ్య కొటియా గ్రామాల విషయంలో వివాదం ముదురుతోంది. కొటియా గ్రామాలు ఒడిశాకు చెందినవేనని ఆ రాష్ట్ర ప్రజాప్రతినిధులు, అధికారులు మొండివాదనకు దిగుతున్నారు. ఆ గ్రామాల్లో రోడ్లు, పాఠశాల భవనాలు నిర్మించారు. ఉపాధి కల్పనా పథకాలు అమలు చేస్తున్నారు. కొటియా గ్రామాల గిరిజనులను మచ్చిక చేసుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ మెజారిటీ గ్రామాల గిరిజనులు మాత్రం ఆంధ్రా వైపు మొగ్గు చూపుతుండడంతో ఒడిశా అధికారులు, ప్రజాప్రతినిధులకు మింగుడు పడటం లేదు. 2022లో ఎపిలో జరిగిన ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల సందర్భంగా కొటియా గ్రామాల ఓటర్లను పోలింగ్‌కు రాకుండా ఒడిశా అధికారులు, పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. అయితే ఆ గ్రామాల గిరిజనులు ఒడిశా అధికారులు, పోలీసుల నిర్బంధాన్ని ఎదురించి ఎపి స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొన్నారు.

నేరెళ్లవలసలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్దకు కొటియా ఓటర్లు రాకుండా ఒడిశా అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడ రోడ్లపై బారికేడ్లను ఏర్పాటుచేశారు. వాటిని దాటుకుని గిరిజన ఓటర్లు పోలింగ్‌కు హాజరయ్యారు. ఆ ఎన్నికల సందర్భంగా నేరెళ్లవలసలో రెండు రాష్ట్రాల పోలీసులు పెద్దఎత్తున మొహరించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. అప్పటి నుంచి రెండు రాష్ట్రాల మధ్య ఉప్పు నిప్పులా వాతావరణం నెలకొంది. ఇప్పటికీ ఎపికి చెందిన వైద్య సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు కొటియా గ్రామాల్లో సేవలందించేందుకు వెళ్తే ఒడిశా అధికారులు, పోలీసులు అడ్డుకున్న సంఘటనలు ఎదురవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం గంజాయి భద్రలో గిరిజనుల ఇళ్లకు విద్యుత్ మీటర్లు వేయడానికి విద్యుత్ సిబ్బంది వెళితే కొటియాలోని ఒడిశా పోలీసులు అధికారులు అడ్డగించారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఒడిశా అధికారులు పోలీసులు ఎపి ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డు తగులుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరోసారి సాధారణ, అసెంబ్లీ ఎన్నికలొచ్చాయి. ఒకేరోజు రెండు రాష్ట్రాల కు పోలింగ్ జరుగనుంది. దీంతో ఎటు ఓటు వేయాలనే ది కొటియా గ్రామాల ఓటర్లను వేధిస్తున్న ప్రశ్న.

కొండల నుంచి కిందికి దించుతారా?

ఎన్నికల నేపథ్యంలో కొటియా గ్రామాల ఓటర్లను కొండల మీద నుంచి పోలింగ్ ముందు రోజు కిందకు దించి మరుసటి రోజు పోలింగ్‌లో పాల్గొనేలా మన్యం జిల్లా అధికారులు చేస్తారా? లేదా అనేది అంతుచిక్కడం లేదు. ఈ గ్రామాల విషయంలో అవసరమైతే ఓటర్లను కిందకు తీసుకొచ్చి పోలింగ్ కేంద్రాల సమీపంలో వసతి, భోజన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఆ దిశగా అడుగులు వేస్తున్న దాఖలాలు లేవు. ఎపి ఎన్నికలకు సంబంధించి కొటియా గ్రామాల ఓటర్ల కోసం నేరెళ్లవలస, శిఖపరువు, కురుకుట్టి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 21 గ్రామాలకు సంబంధించిన 2500 ఓటర్లు ఈ మూడు కేంద్రాల్లో ఓటు వేయాల్సి ఉంటుంది. అయితే ఒడిశా ప్రభుత్వం మాత్రం కొటియా గ్రామాల్లోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. పట్టుచెన్నూరు, పగుల చెన్నూరు గ్రామాలకు పట్టు చెన్నూరులోనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసింది.

కొటియా, ముడకారు, రణసింగి గ్రామాల్లో కూడా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొటియా గ్రామాల ఓటర్లకు దగ్గరలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా ఒడిశా అధికారులు వారికి అనుకూల వాతావరణం ఏర్పాటు చేశారు. స్థానిక ఒడిశా ప్రజాప్రతినిధుల ఒత్తిడి మేరకు ఆ విధంగా పోలీసులు కొటియా ఓటర్లపై ఒత్తిడి పెంచే అవకాశాలు మెండు గా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పాత సంప్రదాయాన్ని కొనసాగిస్తారా?

27 ఏళ్ల క్రితం ఒడిశా, ఎపి రాష్ట్రాలకు ఒకేరోజు పోలింగ్ జరగడంతో అప్పుడు రెండు జిల్లాల అధికారులు ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించారు. రెండు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించి పోలింగ్‌లో కొటియా గ్రామాల ఓటర్లు ఓటు వేశారు. ఇప్పుడు అదే సంప్రదాయాన్ని రెండు రాష్ట్రాల అధికారులు కొనసాగిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా వుంది. ఒడిశా, ఎపి రాష్ట్రాల మధ్య దాదాపు మూడు దశాబ్దాల క్రితం నాటి సమన్వయం, సుహద్భావ వాతావరణం ఇప్పుడు కనిపించడం లేదు. ప్రతి దానికీ ఒడిశా అధికారులు పోలీసులు, ప్రజాప్రతినిధులు కయ్యానికి కాలు దువ్వుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల అధికారులు, పోలీసుల మధ్య చర్చలు జరిగాయి. కొటియా ఓటర్లు స్వేచ్ఛ గా నిర్భయంగా ఓటు వినియోగించుకునేలా చూడాలని ఇరు రాష్ట్రాల అధికారులు అంగీకరించారు. పార్వతీపురం మన్యం, కొరాపుట్ జిల్లాల అధికారులు కొటియా గ్రామాల వ్యవహారంపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చారు. ఓటు అనేది రాజకీయ పార్టీలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో ఆ పార్టీల నాయకులు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. గతంలోనూ ఒడిశా రాజకీయ పార్టీల ఒత్తిళ్ల వల్లే ఒడిశా అధికారులు పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దూకుడుగా వ్యవహరించి ఉద్రిక్త పరిస్థితులకు కారణమయ్యారు. గత అనుభవాలను దష్టిలో పెట్టుకొని ఒడిశా అధికారులు, పోలీసుల వైఖరి ని అంచనా వేయడం అంత సులువు కాదు. మన్యం జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనే వాదనలు వినిపిస్తున్నాయి.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
శనివారం
11 మే 2024

ఉద్యోగుల చేతుల్లో.. అభ్యర్థుల భవితవ్యం

కీలకం కానున్న ఉద్యోగులు, మహిళల ఓట్లు

విజయనగరం నియోజకవర్గంలో ఉద్యోగుల ఓట్లు అసెంబ్లీ అభ్యర్థుల గెలుపు, ఓటమిని శాసిస్తాయా అంటే అవుననే సమాధానం వస్తోంది. జిల్లా కేంద్రం కావడంతో ఎక్కువ మంది ఉద్యోగులు విజయనగరంలో నివాసముంటున్నారు. ఉద్యోగాలు చేస్తున్న వారితో పాటు పిల్లలు చదువు కోసం ఇతర నియోజకవర్గాల నుంచి ఇచ్చి ఉంటున్నారు. ఈ ఎన్నికల్లో వీరంతా అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించనున్నారు.



ప్రజాశక్తి-విజయనగరం టౌన్

హోరాహోరీ పోటీ జరుగుతున్న విజయనగరంలో ఉద్యోగుల ఓట్లు కీలకం కానున్నాయి. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం తో పాటు వివిధ శాఖలు, ఇంజినీరింగ్ శాఖలు,మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది, పోలీస్‌లు అధికంగా ఉండటంతో ఇప్పుడు అభ్యర్థులంతా వారిపైనే ఆశలు పెట్టుకున్నారు. విజయనగరం నియోజకవర్గంలో 2,57,205 మందిఓటర్లు ఉంటే వారిలో పురుషులు 1,24,829 మంది, మహిళలు 1,32,347 మంది ఉన్నారు. ట్రాన్స్ జెండర్లు 29 మంది ఉన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 3975 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇతర జిల్లాల వారితో కలిపి 4212, మంది వరకు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులతో పాటు రిటైర్డు ఉద్యోగులు, అత్యవసర సేవలు అందించే ఉద్యోగుల కుటుంబాలతో కలిపి సుమారు 15వేల నుంచి 20వేల ఓట్లు ఉంటారని అంచనా. దీంతో ఉద్యోగుల ఓట్లు కోసం అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. నోటిఫికేషన్ వచ్చిన నుంచి వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఇప్పటికే వైసిపి, టిడిపి అభ్యర్థులు పెన్షనర్లు, ఉద్యోగులు, ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఇటీవల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కోసం కూడా ఉద్యోగులకు డబ్బులు పంపిణీ చేసినట్లు తెలిసింది. డిన్నర్ వంటి వాటికి పిలిపించి మననం చేసుకున్నారు. ఉద్యోగులు ఎక్కువగా ఉండే ఉడాకాలనీ, కామాక్షి నగర్, కాలిఫుట్ కాలనీ, కెఎల్ పురంలో రెవెన్యూ కాలనీ, బాబా మెట్ట, కామాక్షి నగర్, ప్రదీప్ నగర్ వంటి ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఇళ్లకు వెళ్లి వారి ఓట్లు కోసం అర్థిస్తున్నారు. ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఉద్యోగులు అధికార పార్టీపై కోపంతో ఉన్నారని తెలిసి సానుభూతి కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు ఉన్న వ్యతిరేకత ఉపయోగించుకునే పనిలో టిడిపి నాయకులు ఉన్నారు.

మహిళా ,యువ ఓటర్లూ కీలకమే

విజయనగరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరు అనేది నిర్ణయించే శక్తి మహిళా ఓటర్ల చేతిలో కూడా ఉంది. మొత్తం 2,57,205 మంది ఓటర్లలో మహిళా ఓటర్లు 1,32,347 ఓట్లు ఉన్నాయి. అంటే పురుష ఓటర్లు కంటే మహిళా ఓటర్లు 8,478 మంది అధికంగా ఉన్నారు. దీంతో మహిళా ఓటర్లు విజేతలను నిర్ణయించే అవకాశం ఉంది. మరో వైపు యువకులు ఓట్లు కూడా మహిళా ఓటర్లు తర్వాత విజేతను నిర్ణయించే స్థానంలో ఉన్నారు. నియోజకవర్గంలో 30 ఏళ్ల లోపు ఓటర్లు 44,555 మంది ఉన్నారు. ఈనేపథ్యంలో వీరిపైనే అభ్యర్థుల భవితవ్యం ఆధారపడి ఉంది.

సాలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎన్నిక రసదవత్తరంగా మారింది. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న రాజన్నదొర ఐదుసారి కూడా విజయం సాధించేందుకు తహ తహలాడుతున్నారు. మూడుసార్లు పోటీ చేసి ఓటమి చెందిన టిడిపి అభ్యర్థి సంధ్యారాణి ఈసారైనా తనకు సానుభూతి కలిసొస్తుందని భావిస్తున్నారు. మరోవైపు ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి పుష్పారావు పోటీలో ఉన్నారు.



సాలూరు పోరులో

విజేతలెవరో?

- సంధ్యారాణికి అతివిశ్వాసం కొంపముంచుతుందా?
- నాలుగు సార్లు ఎన్నికైన రాజన్నదొరపై అసంతృప్తి ఏ మేరకు?

ప్రజాశక్తి - సాలూరు

రాజన్నదొర

సంధ్యారాణి



పుష్పారావు

టిడిపి అభ్యర్థి సంధ్యారాణి వైసిపి అభ్యర్థి రాజన్నదొరను ఢీకొట్టి విజయం సాధిస్తానన్న అతి విశ్వాసం ఆమెలో కనిపిస్తోంది. తన సొంత పార్టీనాయకులను దూరం పెడుతుండడంతో, అధిష్టానం పెద్దలు చెప్పినా అసమ్మతి నాయకులను కలుపుకుపోయే ప్రయత్నం చేయకపోవడం ఆమెకు మైనస్‌లుగా కనిపిస్తున్నాయి. మక్కువ మండలానికి చెందిన సీనియర్ నాయకులు పెంట తిరుపతిరావును ఇంతవరకూ ఆమె కలుపుకు పోయే ప్రయత్నం చేయలేదు. టిడిపి అగ్రనేతలు కొద్దిరోజుల క్రితం విశాఖపట్నంలో టిడిపి అభ్యర్థి సంధ్యారాణి, సీనియర్ నాయకులు పెంట తిరుపతిరావుతో చర్చలు నిర్వహించారు. ఇద్దరి మధ్య సమన్వయం కుదర్చడానికి ప్రయత్నించారు. సీనియర్ నాయకులు పెంట తిరుపతిరావు ఇంటికి వెళ్లి మండలంలో ఆధిక్యత కోసం ఆయన సహకారం తీసుకోవాలని పార్టీ పెద్దలు సూచించారు. పార్టీ పెద్దల సలహా మేరకు ఆమె తిరుపతిరావు నివాసానికి వెళ్లారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కలిసి పని చేద్దామనుకున్నారు. కానీ ఆయన్ను ఉద్దేశపూర్వకంగానే దూరం పెడుతున్న తీరు టిడిపి నాయకులను సైతం విస్మయానికి గురి చేస్తోంది. మండలంలో మాజీ ఎంపిపి స్థాయి నాయకుడు, బలమైన సామాజిక వర్గానికి చెందిన నాయకుడ్ని దూరం పెడు తుండడం చర్చనీయాంశ మవుతోంది. తిరుపతిరావు విషయం లోనే కాదు సాలూరు మండలానికి చెందిన మరో సీనియర్ నాయకుడు చోడవరపు గోవిందరావు విషయం లోనూ ఆమె అదే వైఖరి ప్రదర్శిస్తున్నారు. పార్టీ ఇన్‌ఛార్జిగా ఆమె తయారు చేసుకున్న నాయకులను తప్ప మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్ దేవ్ గ్రూపునకు చెందిన నాయకులెవరినీ విశ్వసించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మరోవైపు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజన్నదొరపై కూడా కొంతమంది నాయకుల్లోనూ అసంతృప్తి ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఆయన నాలుగుసార్లు ఎన్నికైనప్పటికీ, ఉప ముఖ్యమంత్రిగా, గిరిజన సంక్షేమశాఖా మంత్రి పదవులు చేపట్టినప్పటికీ గిరిజన సమస్యలు పెద్దగా పరిష్కరించలేదన్న వాదన గిరిజనుల్లో ఉంది. అయినప్పటికీ గడప గడపకూ కార్యక్రమం ద్వారా ఆయన నియోజకవర్గం అంతటా చుట్టుముట్టారు. మరోవైపు ప్రజా సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధితో తన గెలుపు నల్లేరుపై నడకేనని రాజన్నదొర భావిస్తున్నారుర.

కీలక వ్యవహారాలకు భంజ్‌దేవ్ దూరం

టిడిపి ఆవిర్భావం నుంచి యువ నాయకుడిగా అడుగు పెట్టి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆర్‌పి భంజ్ దేవ్ నేటి ఎన్నికల్లో అంతా చురుగ్గా పనిచేయడం లేదన్న చర్చ జరుగుతోంది. ఆయన నివాసంలో నాయకులు, కార్యకర్తల సందడి లేదు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నుంచి ప్రచారం వరకు ఆయన పాత్ర నామమాత్రంగానే ఉన్నారు. భంజ్‌దేవ్‌తో పార్టీ అభ్యర్థి సంధ్యారాణి అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇక్కడ నియోజకవర్గంలో చూసుకుంటే భంజ్ దేవ్‌ను గాని,ఆయన అనుచరులను గాని సంధ్యారాణి నమ్మడం లేదన్న చర్చ కేడర్‌లో జరుగుతోంది. రానున్న రెండు రోజుల్లో తాజా పరిణామాలు పార్టీని ఎటు తీసుకెళతాయోనని కార్యకర్తలు అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

హోరాహోరీ ప్రచారం

ప్రజాశక్తి - పూసపాటిరేగ, నెల్లిమర్ల

నెల్లిమర్ల నియోజక వర్గంలో వైసిపి అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎన్‌డిఎ అభ్యర్థి లోకం నాగమాధవి ప్రచారం హోరా హోరీగా సాగుతోంది. నేటితో ప్రచారం తుది దశకు చేరుకోవడంతో అభ్యర్థులు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. అంగబలం, అర్ధబలం, కుల బలం తెరపైకి తీసుకువచ్చారు. నువ్వా నేనా అంటూ ప్రచారంలో పోటీ పడుతున్నారు. సంక్షేమ పథకాలను వైసిపి ప్రచార అస్త్రాలుగా పట్టుకుంటే.. సూపర్‌సిక్స్‌తో కూటమి అభ్యర్థి నాగమాదవి ప్రజలను ఆకట్టుకుంటున్నారు. నాలుగు మండలాల్లో వీధి వీధికి, ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఓటర్లను లోబరుచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటూ ఈ నెలంతా ప్రచారాన్ని సాగించారు. ఆమె ఓడిపోతే అమెరికా వెళ్లిపోతుందంటూ బడ్డుకొండ అప్పలనాయుడు తనదైన శైలిలో ప్రచారం చేస్తే...దానికి లోకం మాధవి స్పందించి తాను అమెరికా వెల్లడం కాదు అమెరికానే ఇక్కడ చూపిస్తా.. అంటూ కౌంటర్ ప్రచారం సాగిస్తున్నారు. ఆమెది నాన్ లోకల్ అంటూ వైసిపి ప్రచారం చేస్తే..తాను విజయనగరంలోనే చదువుకున్నాను, తనది లోకల్ అంటూ కౌంటర్ ప్రచారం చేశారు. బడ్డుకొండ అనకొండలా మారి కొండలను ఆక్రమించాడంటూ అమె ప్రచారం చేస్తే.. విద్యాసంస్థల పేరు చెప్పి కోట్ల విలువైన భూములను వేల రూపాయలతో కొట్టేసిన చరిత్ర మాలోకం ది అంటూ సెటైర్లు వేశారు. ఇలా నెల రోజులు పాటు వ్యక్తిగత విమర్శలతో ప్రాచారం సాగించారు. చివరకు తాము అధికారంలోకి వస్తే విమానాశ్రయం సంవత్సరంలోనే ప్రారంభోత్సవం చేస్తామని ఇద్దరూ తమదైన శైలిలో ప్రసంగం చేశారు. నెల్లిమర్ల నియోజకవర్గంను పారిశ్రామిక హబ్ చేస్తానంటూ మాదవమ్మ ప్రచారం చేస్తే, ప్రపంచ పటంలో నెల్లిమర్ల నిలబెడతామని వైసిపి ప్రచారం చేసింది. నేటితో ప్రచారం ముగియడంతో ఓటుకు నోటుతో ప్రలోబాలకు తెరతీశారు.

ప్రలోభాలు ప్రారంభం

గత నెల రోజులుగా జరుగుతున్న ఎన్నికల ప్రచారం పర్వం నేటితో ముగియనుంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీలు ఎవరికి వారే ధీటుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యంగా బరిలో నిలిచిన అధికార వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ప్రచారంలో పోటీ పడ్డాయి. అధికార వైసిపి ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని లబ్దిదారులపై ఆశపెట్టుకొని ప్రచారాన్ని కొనసాగిస్తుండగా, కూటమి అభ్యర్థి వైసిపి అవినీతి, అక్రమాలు ఎండగడుతూ ఉమ్మడి మ్యానిఫెస్టోలో పొందుపర్చిన సూపర్ సిక్స్ అంశాలను తమ ప్రచారంలో అస్త్రాలుగా వాడుకున్నారు. ఇరువురి ప్రచారంలో ప్రజలు అంచనాకు మించి హాజరవుతుండటంతో ఎవరికి పట్టం కడతారో అర్థంకాని పరిస్థితి. నేటితో ప్రచారం పర్వం ముగిస్తున్నందున ఆయా పార్టీలు ఓటరను ప్రసన్నం చేసుకోవడానికి ప్రలోభాల పర్వం ప్రారంభించారు. గ్రామాల్లో మాజీ, తాజా సర్పంచులు, ఎంపిటిసిలు నేరుగా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ నగదు పంపిణీ చేసి తమ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రలోబాలు పెడుతున్నట్లు తెలిస్తోంది. కొంత మంది వలస ఓటర్లను రప్పించేందుకు పెద్ద ఎత్తున ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా నగదును పంపిణీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

ఓటర్లకు ప్రలోభాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్/కోట



ఎన్నికల పోలింగ్‌కు మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండటంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అభ్యర్థులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఎక్కడికక్కడ పరిశీలకులను పెట్టినా, రహస్యంగా అభ్యర్థుల తరుపున కొన్ని బృందాలు గురువారం నుంచే ఓటర్లకు డబ్బు పంపిణీ ప్రారంభించారు. ఇటీవల ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో నగదు, మద్యం ఇతర వస్తువులు సీజ్ చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ భారీ ఎత్తున మద్యం, డబ్బు పంపిణీ ప్రారంభమైంది. వైసిపి, టిడిపిలకు ఈ ఎన్నికలు జీవనర్మణ సమస్యగా మారడంతో ఎట్టిపరిస్థితుల్లో గెలవాలన్న ఉద్దేశంతో ఓటర్లకు డబ్బులు ఎర వేస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటుకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఉద్యోగులకు పంపిణీ చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే కొంతమంది ఉద్యోగులు డబ్బు తీసుకునేందుకు నిరాకరించారు. పార్వతీపురం నియోజకవర్గంలో బహిరంగంగానే డబ్బులు పంపిణీ చేశారు. అందించారు. నాలుగు రోజులు పాటు అభ్యర్థులు, వారి అనుచరులు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌పై దృష్టి సారించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సామాజిక తరగతులతో ఆత్మీయసమావేశాలు నిర్వహించి తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేశారు. గత ఎన్నికల్లో తమకు మద్దతివ్వని సామాజిక తరగతులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎక్కువ మందిని ప్రభావితం చేయకలిగిన వారిని పిలిపించి మద్దతుకోరడంతోపాటు కాళ్లబేరానికి దిగుతున్నారు. వ్యక్తిగత అంశాలతో పాటు సామాజిక అంశాలపైనా టిడిపి, వైసిపి నేతలు హామీలు గుప్పిస్తున్నారు. వ్యాపారు లను వివిధరూపాల్లో మచ్చిక చేసుకుని గతంలో జరిగిన ఘటనలను పునరావృత్తం కాకుండా చూస్తామని పలువురు వైసిపి అభ్యర్థులు ప్రస్తావిస్తున్నారు. గతంలో తమకు అనుకూలంగాపనిచేయని సామాజిక తరగతులను ఆకట్టుకునేందుకు టిడిపి కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తామంటూ హామీలు గుప్పిస్తున్నారు. మరోవైపు శుక్రవారం నుంచి వైసిపి, టిడిపి అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ ప్రారంభించారు. విజయనగరంలో వైసిపి, టిడిపి కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓటరు స్లిప్‌లు పంపిణీ చేస్తూ స్లిప్‌తో పాటు వెయ్యి రూపాయలు అందించారు. ఇద్దరి వద్ద డబ్బులు తీసుకున్న అధిక మంది ఓటర్లు తమ ఓటును ఏ పార్టీకి వేస్తారో వేచి చూడాల్సిందే.

ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న మీసాల గీత

ఓటు వేసే ముందు ఆలోచించండి

ప్రజాశక్తి - విజయనగరం కోట

ప్రజలందరూ ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని విజయనగరం నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి మీసాల గీత కోరారు. శుక్రవారం సాయంత్రం దుప్పాడ, జొన్నవలస, రాకోడు మీదగా ద్వారపూడి వరకూ ఆమె ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. మనపై గౌరవం లేకుండా ఇబ్బందులు పెట్టే వారికి కాకుండా మీతో కలిసిమెలిసి నిత్యం మీకోసం ఆలోచించి అందుబాటులో ఉండే తనను గెలిపించాలని కోరారు. తన స్వార్థం కోసం తాను పోటీ చేయడం లేదని ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవడానికి పోటీ చేస్తున్నానని చెప్పారు. తాను 2005 నుంచి 2008 వరకు మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 2014 నుంచి 2019 వరకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు టిడ్కో గృహాలను మంజూరు చేశామన్నారు. ప్రజలు మరోసారి అవకాశం ఇస్తే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం చేస్తామని చెప్పారు.

బెదిరించడం అన్యాయం

ప్రజాశక్తి-బొబ్బిలి

జైభీమ్‌రావ్ భారత్ పార్టీ ర్యాలీ, సభలకు వచ్చిన వారి పింఛన్లు తొలగిస్తామని వైసిపి నాయకులు బెదిరిస్తున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మరడాన వెంకటనాయుడు ఆరోపించారు. శుక్రవారం స్థానిక సూర్య రెసిడెన్సీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2019లో వైసిపికి మద్దతు ఇవ్వాలని తమ గ్రామం ఉద్దవోలుకు చెందిన ఏగిరెడ్డి కృష్ణను బెదిరించినా వినకపోవడంతో ఉద్యోగంపై ఎమ్మెల్యే శంబంగి తనతో ఫిర్యాదు చేయించి ఆయన జీవితంతో ఆడుకున్నారని ఆరోపించారు. రాజకీయ స్వార్థం కోసం కార్యకర్తలు, యువత జీవితాలను బలి చేయవద్దని కోరారు.

మీ పిల్లలు భవిష్యత్తు మాదే

మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి- మెరకముడిదాం

మీ పిల్లల భవిష్యత్తు మాదేనని, మీ పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్నా, మహిళ సంక్షేమం కొనసాగాలన్నా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని గెలిపించాలని మంత్రి బొత్స సత్యనారాయణ, జెడ్‌పి చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు కోరారు. శుక్రవారం మండలంలోని కొర్లాం, యాడిక, గరుగుబిల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జగన్ మోహనరెడ్డి ఇస్తున్న పథకాలు అన్ని మీ ఇంటి వద్దకే చేరాలన్నా, మీ పిల్లలు చదువు భాదత్య ఒక్క పైసా కూడా తల్లి తండ్రులు తీయకుండా ప్రభుత్వమే భరించే విధంగా కొనసాగాలన్నా, మహిళలు సంతోషంగా ఉండాలన్నా, రైతులు ఎక్కడికి వెళ్ళ కుండా మీ గ్రామంలోనే ఎరువులు, విత్తనాలు, పొందాలన్నా, ఇంటి వద్దకే పింఛను రావాలన్నా మళ్లీ వైసిపిని గెలిపించాలన్నారు. లేనిపోని కళ్ళ బొల్లి కబుర్లు, మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయాలన్న చంద్రబాబు మాటలు నమ్మి మీ పిల్లలు భవిష్యత్, మీ సంక్షేమాన్ని చేతులారా నాశనం చేసుకోవద్దని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, ఎస్‌వి రమణరాజు, కోట్ల వెంకటరావు, బూర్లె నరేష్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

మెరకముడిదాం: ప్రచారంలో పాల్గొన్న బొత్స, జెడ్‌పి చైర్మన్

రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం

భోగాపురం: రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే సిఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని సవరవిల్లి పంచాయతీలో వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కోలహాలంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్దే లక్ష్యంగా పనిచేశామన్నారు. ఈ నెల 13 జరగనున్న ఎన్నికల్లో మంచి చేసే వైసిపి ప్రభుత్వానికే మద్దతిచ్చి మరోసారి తమను ఎమ్మెల్యేగా, ఎమ్‌పిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఉప్పాడ శివారెడ్డి, వైస్ ఎంపిపి రావాడబాబు, ఎంపిటిసి పట్న తాతీయులు, నాయకులు పడాల బానుప్రకాష్, మాజీ జెడ్‌పిటిసి బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ బైరెడ్డి యర్రప్పలనారాయణరెడ్డి, పడాల శ్రీనివాసరావు, మండల యువజన అధ్యక్షులు సుందర హరీష్, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: ఎన్నికల్లో ప్రజలను మోసం చేసేందుకు టిడిపి ఇస్తున్న బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు కోరారు. మండలంలోని కమ్మవలస, ముత్తావలస, కొండదేవుపల్లిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లో ర్యాలీ చేసి ఎన్నికల సభ నిర్వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు బూటకపు హామీలు ఇస్తున్నారని, నమ్మి మోసపోవద్దన్నారు. ఎన్నికల హామీలను వైసిపి ప్రభుత్వం 99శాతం అమలు చేసిందని, రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో జెడ్‌పిటిసి ఎస్.శాంతికుమారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేపాడ: వైసిపితోనే అవినీతి రహిత పాలన సాధ్యమని శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని చిన్నగుడిపాల, దబ్బిరాజు పేట, చామలాపల్లి, గుడివాడ, కరకవలస, జాకేరు, పెదకృష్ణరాజపురం, రామస్వామిపేట, బొద్దాం, ఓబులయ్యపాలెం, ముకుందపురం, పాటూరు, కెజిపూడి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా, విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలన్నా సిఎం జగన్మోహన్ రెడ్డికి మళ్లీ అవకాశం కల్పించాలని, అది మన అందరి బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఎం.జగ్గుబాబు, ఎంపిపి డి.సత్యవంతుడు, డిసిసిబి చైర్మన్ వి.వి.చిన్న రామునాయుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎన్.వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలస: మండంలోని గులివిందాడ, రాజపాత్రుని పాలెం, చీపురువలస, మిందివలస, ఎం. రామచంద్రపురం గ్రామాల్లో ప్రచారం చేశారు. నెక్కల నాయుడుబాబు, ఎంపిపి గోపమ్మ, జెడ్‌పిటిసి శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం: అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్‌పి

బొబ్బిలి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

వేపాడ: గ్రామాల్లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

ఉమ్మడి జిల్లాలో నేటి నుంచి నిషేధాజ్ఞలు

ప్రజాశక్తి-విజయనగరం, పార్వతీపురం

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈనెల 11వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి జిల్లాలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్లు ఎస్.నాగలక్ష్మి, నిశాంత్‌కుమార్ వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఐదు గంటల నుంచి పోలింగ్ ముగిసే వరకు 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధిస్తున్నట్టు తెలిపారు. దీనిప్రకారం పోలింగ్ జరిగే ప్రాంతాల్లో శనివారం సాయంత్రం నుంచి బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించడంపై నిషేధం విధిస్తున్నట్టు పేర్కొన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 72 గంటల ముందు అనగా శనివారం సాయంత్రం నుంచి ఎన్నికల కోసం లౌడ్ స్పీకర్లు వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, తాయిలాలు, మద్యం పంపిణీని కట్టడి చేసే చర్యల్లో భాగంగా, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసే నిమిత్తం ప్రైవేట్ వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకే ప్రదేశంలో ఐదుగురు కంటే ఎక్కువమంది వ్యక్తులు గుమి కూడటాన్ని అనుమతించారని తెలిపారు. అయితే ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయడంలో ఎలాంటి ఆంక్షలు లేవని తెలిపారు. నిషేధం ఉత్తర్వులు అమలులో వున్న రోజుల్లో మద్యం సరఫరా చేసే రెస్టారెంట్, బార్, క్లబ్‌లు తెరిచేందుకు అనుమతించరని పేర్కొన్నారు. లింగ్ కేంద్రాల నుంచి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురు వ్యక్తులకు మించి గుమిగూడి ఉండటాన్ని నిషేధించినట్టు తెలిపారు.

పారిశ్రామిక హబ్‌గా చేస్తా : మాధవి

ప్రజాశక్తి - పూసపాటిరేగ/నెల్లిమర్ల/ భోగాపురం

గెలిచిన వెంటనే ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి పారిశ్రామిక హబ్‌గా మార్చేస్తానని నెల్లిమర్ల జనసేన అభ్యర్థి లోకం మాధవి అన్నారు. శుక్రవారం ఆమె పూసపాటిరేగ మండలంలోని కుమిలి, బొర్రవానిపాలెం, రెల్లివలస, నెల్లిమర్ల మండల కేంద్రంలోనూ, భోగాపురం మండల కేంద్రం, చాకివలస ఎంపి అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలోనే విమానాశ్రయం, రామతీర్థ సాగర్ పూర్తి అయి ఈ ప్రాంతమంతా అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. తాను విదేశాలకు వెళ్ళిపోతానని వైసిపి అసత్య ప్రచారం చేస్తున్నారని తాను ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా తనను, ఎమ్‌పిగా కలిశెట్టి అప్పల నాయుడును గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో టిడిపి నియోజకవర్గం ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు, టిడిపి రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పూసపాటిరేగ మండల టిడిపి అధ్యక్షులు మహంతి శంకరావు, రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, దల్లి ముత్తాల రెడ్డి, ఆకిరి ప్రసాదరావు, పిన్నింటి సన్యాసినాయుడు, మద్దిల మురళీ, పతివాడ శ్రీను, భోగాపురంలో కాకర్లపూడి శ్రీనివాసరాజు, నాయకులు మట్టా అయ్యప్ప రెడ్డి, వరుపుల సుధాకర్, డిలక్ష్మణ్ రెడ్డి, బొడ్డ హరిబాబు, రవణ, పల్లంట్ల జగదీష్, పళ్ళ రాంబాబు, ఉండకు సూరిబాబు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: మాట్లాడుతున్న లోకం మాధవి

గాడితప్పిన వైసిపి పాలన

ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన

ప్రజాశక్తి-రామభద్రపురం

రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన అన్నారు. శుక్రవారం మండలంలోని బూసాయవలస, ముచ్చర్లవలస, కొండకెంగువ, జన్నివలస లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దదిక్కుగా చంద్రబాబు రావడం అత్యవసరమన్నారు. ప్రతీ ఓటరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతల రామకృష్ణ, మడక తిరుపతి నాయుడు, కర్రోతు తిరుపతిరావు, కనిమెరక శంకరరావు, కంచుపల్లి సుజాత, యోగినాయుడు పాల్గొన్నారు.

ప్రచార సభలో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బేబినాయన

వైసిపితో భవిష్యత్తు నాశనం

శృంగవరపుకోట : జగన్ చేతకాని తనంతో ఎపి యువత భవిష్యత్తు నాశనమైందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని శివరామరాజుపేట, కొత్తూరు, ఎస్.కోట టౌన్ గవర వీధి, యాత వీధి, కోట వీధిలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కూటమి ప్రభుత్వం రాబోయే ఆవశ్యకత గురించి వివరించారు. ఆమె మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి లూటీ చేసాడని మద్యం, ఇసుక కుంభకోణాలతో రాష్ట్రాన్ని దేశంలో అవినీతిలో ముందు వరసలో ఉంచాడని మండిపడ్డారు. గ్రామాలకు తారు రోడ్డు, ఇంటింటికి తాగునీరు, పక్క గృహాలు ఇచ్చే బాధ్యత తనదని చెప్పారు. ఈ ఎన్నికల్లో రెండు ఓట్లును సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనని, ఎమ్‌పిగా ఎం.శ్రీభరత్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి సుధారాణి, జనసేన ఇంఛార్జి సత్యనారాయణ, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కోట: తనకు ఓటు వేయాలని కోరుతున్న కోళ్ల లలితకుమారి

ప్రజాశక్తి
శనివారం 11 మే 2024

ఏజెన్సీలో సిపిఎం విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -గుమ్మలక్ష్మీపురం

ఇండియా కూటమి మద్దతుతో కురుపాం నియోజకవర్గం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మండంగి రమణ గుమ్మలక్ష్మీపురం మండలంలో కొత్తగూడ, ఇరిడి, కుక్కిడి, డుమ్మంగి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. గిరిజన సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఒకే ఒక్క పార్టీ సిపిఎం అని అన్నారు. రానున్న ఎన్నికల్లో సుత్తి, కొడవలి, నక్షత్రంపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బిడ్డిక శంకరరావు, బిడ్డిక ఆడిత్తు ఉన్నారు.

కొమరాడ : సిపిఎం అభ్యర్థులకు మద్దతుగా మండలంలోని గుమడ, గంగిరేగివలస, కురిమిపేట, కోనవలస, బొడ్డవలస ప్రచారం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం తరుపున కురుపాం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మండంగి రమణను, అరకు పార్లమెంటు ఎంపిగా పోటీ చేస్తున్న పాచిపెంట అప్పల నరసను సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వి.ఇందిర, నాయకులు సాంబమూర్తి, గోపాలం, నాగభూషణ్, సురేష్, రామారావు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం... ఇరిడిలో సిపిఎం అభ్యర్థి రమణకు స్వాగతం పలుకుతున్న మహిళలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి విక్రాంత్ పాటిల్

ఎన్నికల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - సాలూరు

మన్యం జిల్లాలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు. శుక్రవారం ఆయన నియోజకవర్గ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య గొడవలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సజావుగా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఎస్పీ ఆదేశించారు. సమావేశంలో ఎఎస్పీ సునీల్ షారోన్, డిఎస్పీ మురళీధర్, టౌన్ సిఐ వాసు నాయుడు, రూరల్ సిఐ బాలకృష్ణ పాల్గొన్నారు.

పాంచాలిలో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

సంక్షేమ పాలనకు పట్టం కట్టండి

ప్రచార ర్యాలీలో డిప్యూటీ సిఎం రాజన్నదొర

ప్రజాశక్తి - పాచిపెంట

మోసగాళ్ల వేషగాలు మాటల నమ్మి ప్రజలు మోసపోవద్దని, సంక్షేమ పాలనకు రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర కోరారు. మండలంలోని పాంచాలి, గురువినాయుడుపేట, మాతుమూరు, కొటికిపెంట, పాచిపెంట గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో కొన్ని వేలమంది ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా మండల కేంద్రం జనంతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను మోసగించడానికి టిడిపి చూస్తుందని విమర్శించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేసి అందరికీ మేలు చేసిందని, కావున టిడిపి వారు కూడా ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి అనేక పదవులు అనుభవించి సాలూరు నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి వైసిపితోనే సాధ్యమని, కావున జగన్‌ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎంపిపి బి.ప్రమీల, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డోల బాబ్జీ, మాజీ వైస్ ఎంపిపి టి.గౌరీశ్వరరావు, వైస్ ఎంపిపి ఎం.నారాయణ, పి.వీరంనాయుడు, పలువురు ఎంపిటిసి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి. జగన్ మోహనరావు పిలుపునిచ్చారు. పట్టణంలో 15,18 వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో, నిల్వ ఉన్న నీటిలో దోమల లార్వా ఎక్కడైనా వృద్ధి చెందుతుందా అని వైద్య సిబ్బందితో కలిసి పరిశీలించి, పారబోయించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహన్ స్థానికులకు జ్వరాలు, దోమల నియంత్రణ అంశాలపై అవగాహన కల్పించారు. జ్వరాలు ప్రబలడానికి దోమలు ప్రధాన కారణమని, నీరు ఎక్కువ కాలం నిల్వ ఉంటే అందులో దోమల లార్వా వృద్ధి చెందుతుందని వాటిని ఎప్పటికప్పుడు తొలగించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇళ్ళల్లో వాడే ఫ్రిజ్ వెనుక ట్రేలలో చేరిన నీటిని ప్రతీ వారం తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైడే పాటిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తి తగ్గి మలేరియా, డెంగీ, ఫైలేరియా తదితర జ్వరాలు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం ఆయన వేసవి రీత్యా వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిస్తూ వైద్య సిబ్బంది చే వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్ప, ఏఎన్‌ఎంలు నారాయణమ్మ, రామలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ భారతి, కుమారి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో 'అగ్రిగోల్డ్'ను చేర్చడం హర్షం

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

రానున్న ఎన్నికల్లో టిడిపి తన మేనిఫెస్టోలో అగ్రిగోల్డ్ అంశాన్ని పెట్టడాన్ని హర్షిస్తూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఇవి నాయుడు చంద్రబాబు నాయుడుకు శుక్రవారం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీలను మర్చిందుకు, 2024 మేనిఫెస్టోలో తమ ప్రస్తావన లేనందుకు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ రాష్ట్రంలోని 19.5 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులకు జగన్‌మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. టిడిపి, జనసేన కూటమి అభ్యర్థులకు అగ్రిగోల్డ్ బాధితులంతా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత త్వరితగతిన బాధితులకు పూర్తి న్యాయం చేసే దిశలో గెలిచిన అభ్యర్థులంతా కృషి చేయాలని, వేలకోట్ల ఆస్తులు అమ్మి లేక ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకొని రాష్ట్రంలో ఉన్న బాధితులందరికీ పూర్తి న్యాయం చేస్తారని, ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు.

పెద్దగూడలో నిమ్మక ప్రచారం

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని పెద్దగూడలో జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వైసిపి నాయకులు సవర సతీష్, సవర చిన్నారావు, సవర కవిత, సవర రామారావు, సవర సరస్వతి, సవర సుభాని, సవర పార్వతి, సవర సింహాచలం జయకృష్ణ ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. ఈసందర్భంగా వారికి జయకృష్ణ జనసేన కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీతంపేట మండల టిడిపి అధ్యక్షులు సవరతోట మొఖలింగం, మండల జనసేన అధ్యక్షులు మండంగి విశ్వనాథం, మండల బిజెపి అధ్యక్షులు ఆరిక అమల, పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సీతంపేట... పెద్దగూడలో జనసేనలో చేరిన వార్డుసభ్యులు

పాలకొండ : జనసేన అభ్యర్థి నిమ్మక జయకృష్ణకు మద్దతుగా పట్టణంలో నాలుగో వార్డులో కూటమి నేతలు శుక్రవారం ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ గంగు నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి కొరికాన రవి, టిడిపి నాయకులు తేజోవతి, గంటా సంతోష్ తదితరులు ఉన్నారు.

సీతంపేటలో కుండపోత వర్షం

ప్రజాశక్తి - సీతంపేట

రోజురోజుకు ఉష్ణోగ్రతలు ఘననీయంగా పెరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఒకసారిగా వాతావరణం చల్లబడి కారు మబ్బులతో కుండపోత వర్షం కురిసింది. ఉక్కబోతతో అల్లాడుతున్న ప్రజలకు ఉపశమనం కలిగింది.

ఇవిఎంల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - సాలూరు

నియోజకవర్గంలో ఈనెల 13న నిర్వహించనున్న పోలింగ్‌కు సంబంధించి ఇవిఎం ల పంపిణీకి స్థానం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆర్వో విష్ణు చరణ్ ఏర్పాట్లను శుక్రవారం పర్యవేక్షణ చేశారు. అనంతరం సెక్టార్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న సూపరింటెండెంట్ శోభారాణి

సేవలందించడంలో హెడ్ నర్సులదే కీలకపాత్ర

ప్రజాశక్తి - కురుపాం

ఆసుపత్రులతోపాటు క్షేత్రస్థాయిలో రోగులకు వైద్య సేవలు అందించడంలో హెడ్ నర్సులు కీలకపాత్ర పోషిస్తున్నారని కురుపాం సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఆసుపత్రిలో కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి ఫ్లోరెన్స్ నైటింగేలకు నివాళులు అర్పించారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, హెడ్ నర్స్ ఈశ్వరమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కళావతి

పాలపురంలో కళావతి ప్రచారం

ప్రజాశక్తి-పాలకొండ

మండలంలోని గోపాలపురంలో శుక్రవారం వైసిపి అభ్యర్థి విశ్వాసరాయి కళావతి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. జగన్ పథకాలు చూసి మరోసారి వైసిపిని గెలిపించాలని కోరారు. మండలంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఈ సారి అధికారంలోకి వచ్చాక మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనపాక సూర్యప్రకాశ్ తదితరులు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓటు హక్కు కోల్పోయా

ప్రజాశక్తి - వీరఘట్టం

కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లే ఓటు హక్కు కోల్పోయానని మండలం హుస్సేన్ పురం సచివాలయం పరిధి కొంచ గ్రామానికి చెందిన ఎడ్ల లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గతంలో పంచాయితీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందన్నారు. ఈనెల 13న జరగనున్న సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ల జాబితాలో పేరులేకపోవడంతో బాధాకర విషయం అన్నారు. ఈ విషయమై బూతు లెవెల్ అధికారి జె.షణ్ముఖ రావు వద్ద 'ప్రజాశక్తి' ప్రస్తవించగా ఈ ఏడాది జనవరిలో విడుదలైన గెజిటెడ్ ఎన్నికల నోటిఫికేషన్‌లో ఓటరు జాబితాలో పేరు ఉందని, ప్రస్తుతం వచ్చిన ఎన్నికల ఓటర్ జాబితాలో పేరు ఏ కారణం చేత తప్పిపోయిందో తెలియదని వివరణ ఇచ్చారు.

జమ్మునారాయణపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న స్థానికులు

బాల్య వివాహాల నిరోధంపై ప్రచారం

ప్రజాశక్తి- విజయనగరం కోట

అక్షయ తృతీయ పండుగ సందర్భంగా బాల్యవివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం వున్న కారణంగా ఈ అంశంపై జిల్లాలోని 15 మండలాల్లో బాల్య వివాహాల నిరోధంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టినలు బెజ్జిపురం యూత్ క్లబ్ ఏక్సిస్ ఫర్ జస్టిస్ జిల్లా సమన్వయ కర్త జి.ఝాన్సీరాణి తెలిపారు. జమ్ము నారాయణపురంలో శుక్రవారం స్థానిక ప్రజలతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. ఆమె మాట్లాడుతూ కైలాష్ సత్యర్థి ఫౌండేషన్ సహకారంతో యూత్ క్లబ్ బెజ్జిపురం నిర్వహిస్తున్న బాలలకు అందుబాటులో న్యాయం కార్యక్రమంలో భాగంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఏప్రిల్ 1 నుంచి మే 10 వరకు జిల్లాలోని ఈ మండలాల్లో బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, వీటివల్ల కలిగే అనర్ధాలను వివరిస్తూ యూత్‌క్లబ్ డైరక్టర్ ఎం.ప్రసాదరావు ఆధ్వ ర్యంలో కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమాల్లో కమ్యూనిటీ సోషల్ వర్కర్ బి.ఫల్గుణ, పిఒ రామకోటి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.ఇందిర, ఫీల్డ్ అసి స్టెంట్ ప్రసాద్, ఎఎన్ఎం టి.విజయ, ఆశ కార్యకర్త పి.నాగమణి పాల్గొన్నారు.

గజపతినగరంలో ర్యాలీలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

మరోసారి గెలిపించండి

ర్యాలీలో ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బెల్లాన, బొత్స

ప్రజాశక్తి- గజపతినగరం

వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి మరోసారి తమను గెలిపించాలని ఎంపి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య కోరారు. శుక్రవారం గజపతినగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటాపురం నుంచి ప్రారంభమైన ర్యాలీ గజపతినగరం గణేష్ కోవెల జంక్షన్ మీదుగా దిగువ వీధి వరకు సాగింది. అడుగడుగునా ఆ పార్టీ కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరూ తమ పార్టీకి మద్దతు తెలిపే విధంగా ఫ్యాన్ గుర్తును చూపిస్తూ ఉత్సాహం చూపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, జెడ్‌పిటిసి గార తవుడు, నాయకులు బెల్లాన త్రినాథ్, బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అరసాడలో టిడిపి ప్రచారం

బలిజిపేట : మండలంలో పలుచోట్ల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలగర, బలిజిపేట, రాయవలస, పదమాయవలస, అరసాడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రౌడీ రాజకీయాన్ని, పేరుకుపోతున్న సమస్యలను పరిష్కరించాలంటే తనను గెలిపించాలని సూచించారు. అనంతరం అరసాడలో సమస్యలను విజయచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు వేణునాయుడు, మాజీ ఎంపిటిసి గుల్ల సింహాచలం నాయుడు, మాజీ సర్పంచ్ మరిశర్ల చిన్న, క్లస్టర్ ఇన్చార్జి బాబ్జీ, నాయకులు జి.రఘు, కె.లక్ష్మణరావు నాయకులు పాల్గొన్నారు

ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి విజయ్‌చంద్ర

ఉత్సాహంగా ఫ్లాష్ మాబ్

స్వేచ్ఛగా ఓటు వేద్దాం : అసిస్టెంట్ కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం కోట

మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని దాసన్నపేట రైతు బజార్ జంక్షన్, గాంధీ బొమ్మ జంక్షన్, కలెక్టరేట్ జంక్షన్ వద్ద విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించి, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. హుషారైన పాటలకు నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ సైతం విద్యార్థులతో కలిసి నత్యం చేసి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన భవిష్యత్తును నిర్ణయించే ఓటును చాలా ఆలోచించి సరైన వ్యక్తికి, స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ఎన్నికలు అన్నవి ప్రజాస్వామ్యానికి అతిపెద్ద పండుగ లాంటివని, ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, రీసోర్స్‌పర్సన్ పద్మనాభం, హౌసింగ్ అధికారులు, సిబ్బంది, ఆర్.కె డ్యాన్స్ అకాడమి విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతపై ఫ్లాష్‌మాబ్ చేస్తున్న చిన్నారులు

ఎన్నికల నిర్వహణకు 120 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-విజయనగరం కోట

జిల్లాలో ఈనెల 13న ఎన్నికల నిర్వహణకు 120 ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. జిల్లాలోని, వివిధ బస్ స్టేషన్ల నుంచి సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లే సిబ్బంది కోసం ఆర్‌టిసి ఈ బస్సులు నడపుతోందన్నారు. విజయనగరం బస్ స్టేషన్ నుండి రాజాంకు 25 బస్సులు, చీపురుపల్లికి 8 బస్సులు, గజపతినగరానికి 40 బస్సులు, ఎస్.కోట 2, బొబ్బిలి 10, నెల్లిమర్ల 1 ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ బస్సులు 12వ తేదీ ఉదయం 5గంటలకు సంబంధిత బస్టాండ్ల నుంచి బయలుదేరుతాయని తెలిపారు. ఎస్.కోట నుండి బొబ్బిలికి 15 బస్సులు, విజయనగరానికి 10, చీపురుపల్లి 2 బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. బొబ్బిలి, విజయనగరం నియోజక వర్గాలకు జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల, ఎస్.కోట, రాజాం, చీపురుపల్లి, నెల్లిమర్ల, గజపతినగరం నియోజక వర్గాలకు లెండి ఇంజినీరింగ్ కళాశాలను రిసెప్షను సెంటర్లుగా ఏర్పాటు చేసినందున పోలింగ్ ముగిసిన అనంతరం సిబ్బంది రిసెప్షను సెంటర్లలో ఎన్నికల సామగ్రి అందజేసిన తరువాత తిరుగు ప్రయాణం కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాలకు వెళ్లవలసిన సిబ్బంది మాత్రం సాధారణ బస్సు ఛార్జీలు చెల్లించాలని తెలిపారు

కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ శాతం నమోదు

- సెక్టార్ వారీగా సిబ్బంది నియామకం
- జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పోలింగ్ శాతాన్ని నమోదు చేయడానికి సెక్టార్ వారీగా ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి 2గంటలకు పోలింగ్ శాతాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారికి రిపోర్ట్ చేయాలన్నారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ ఓవరాల్ ఇంచార్జ్‌గా వ్యవహరిస్తారని, సెక్టార్ వారీగా సేకరించిన సమాచారాన్ని కన్సాలిడేట్ చేసి అందించడానికి ఒక ప్రత్యేక టీమ్‌ను నియమించామని తెలిపారు. ఈ బృందాలు పోలింగ్ రోజుకు ముందే కంట్రోల్ రూమ్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ 24 గంటలూ పనిచేస్తోందన్నారు. సంబంధిత సెక్టార్ అధికారుల, రూట్ ఆఫీసర్ల ఫోన్ నెంబర్లను నియోజకవర్గం వారీగా తీసుకొని, సమాచారం ఆలస్యం కాకుండా పోల్ పర్సెంటేజ్‌తో పాటు ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే తెలియజేయాలన్నారు. పోలింగ్ డే ముందు రోజున పోలింగ్ స్టేషన్లకు ఎన్నికల సిబ్బంది హాజరు, మాక్ పోలింగ్ ప్రారంభం, ఓటర్ టర్న్ అవుట్ తదితర వివరాలను పోలింగ్ స్టేషన్ వారీగా, నియోజకవర్గం వారీగా రిపోర్ట్ చేయాలన్నారు. పోలింగ్ ముగిసిన సమాచారాన్ని అందించాలని సూచించారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ సెంటర్‌కు చేరే వరకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని కంట్రోల్ రూమ్ నుంచి అందించాలని తెలిపారు. పోలింగ్ శాతాన్ని పోల్ డే మేనేజమేంట్ సిస్టమ్ యాప్‌లో కూడా నమోదు చేయాలనీ తెలిపారు. ఆర్‌ఒలు, ఈఆర్‌ఒలు కంట్రోల్ రూమ్ సిబ్బందికి సహకరించి సమాచారాన్ని అందించాలని సూచించారు.

ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి - విజయనగరం కోట

విజయనగరం పార్లమెంట్ ఇండియా వేదిక అభ్యర్థి బొబ్బిలి శ్రీను ప్రచారం ముమ్మరం చేశారు. ప్రధాన కూడలిలో ర్యాలీలు, సభలు నిర్వహించి ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. రాత్రి పగలూ తేడా లేకుండా వీధి వీధిన ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న తనకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాను గెలిచిన వెంటనే మధ్యలో నిలిచిపోయిన అనేక అభివృద్ధి పనులను పూర్తి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి చేసే మొట్టమొదటి సంతకం ప్రత్యేక హోదాపైనేనని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్, విశాఖ రైల్వే జోన్, రైతులకు మేలు చేకూరే అనేక పథకాలను తీసుకొస్తామన్నారు. దేశం అభివృద్ధి బాటలో పయనించాలంటే అది ఒక కాంగ్రెస్ వల్లే సాధ్యమన్నారు. జాతీయ సంపదను ఆనాడు దేశ నాయకులు అనేకమంది కూడా పెడితే ఈనాడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదాని, అంబానీ వంటి అనేక కార్పొరేట్ శక్తులకు ధారాధత్తం చేస్తున్నారన్నారు. రేపు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానిదే అధికారమన్నారు. ఉపాధి హామీ వంటి చట్టాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. వామపక్షాల సహకారంతో ఇండియా వేదిక మద్దతుతో పోటీ చేస్తున్న తనను ప్రతి ఒక్కరూ ఆశీర్వాదించాలని విజయనగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గేదెల శ్రీను

కూటమి గెలుపుతోనే అభివృద్ధి : అదితి

ప్రజాశక్తి - విజయనగరం కోట

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రానికి కూటమి విజయం చాలా అవసరమని కూటమి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో భగవాన్ నగర్, నటరాజ్ కోలనీ, పద్మావతి నగర్, గాయత్రినగర్, 48వ డివిజన్ గాజులరేగ, విటి అగ్రహారం, దాసన్నపేట, నవాబ్‌పేటలో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రశాంతతకు నిలయమైన విజయనగరాన్ని డ్రగ్స్‌కు, గంజాయికి అడ్డాగా మార్చారని విమర్శించారు. ఈ ఎన్నికలలో కూటమికి మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, కలిశెట్టి అప్పలనాయుడును ఎమ్‌పిగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి కె.గ్రీష్మ, మాజీ సర్పంచ్ సూర్యకుమారి, 35వ డివిజన్ మాజీ కౌన్సిలర్ రొంగలి రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, కార్యాలయ కార్యదర్శి రాజేష్ బాబు, రాష్ట్ర బిసి నాయకులు వేచలపు శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, అవనాపు విజయ్, పిల్లా విజయ్ కుమార్, గాడు అప్పారావు, కాళ్ల గౌరీ శంకర్ పాల్గొన్నారు.

అదితి గజపతికి స్వాగతం పలుకుతున్న మహిళలు